క్లుప్తంగా

ఉద్యోగ విరమణ అధికారులకు సన్మానం



విరమణ పొందిన అధికారులతో సీపీ

ఖమ్మంక్రైం: ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సీపీ సునీల్ దత్ పూలమాలలు, శాలువాలతో శనివారం తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో బాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో మన్ననలు పొందారని కొనియాడారు. విరమణ పొందినవారిలో ఏఎస్ఐలు నాగేశ్వరరావు, క్రిష్ణయ్య, సూర్యారావు ఉన్నారు. అడిషనల్ డీసీపీ నరేష్‌కుమార్, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ జానీమియా పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చెక్కు అందజేస్తున్న యూనియన్ బాధ్యులు

ఖమ్మం అర్బన్: ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్స్ యూనియన్ అధ్యక్షుడు వంగాల కొండలరావు అనారోగ్యంతో బాధపడుతుండగా యూనియన్ బాధ్యులు రూ.40 వేల ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నున్నా అప్పారావు, అల్లడి రమేష్, లింగనబోయిన మురళీ, అన్సర్, శేషు, భద్రం, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ హోంగార్డుకు..

ఖమ్మంక్రైం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన హోంగార్డుకు ట్రాఫిక్ పోలీసులు ఆర్థికసాయం అందించారు. సీఐ మోహన్ బాబు చేతులమీదుగా రూ.30 వేలు అందజేశారు. ట్రాఫిక్ ఎస్సై రవి, సాగర్ ఉన్నారు.

సర్వే పూర్తి

కూసుమంచి: మండలంలో సమగ్ర కుటుంబ సర్వే శనివారంతో పూర్తయినట్లు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 21,792 గృహాల సందర్శించిన ఎన్యుమనేటర్లు సర్వే పూర్తిచేశారన్నారు. ఇప్పటి వరకు 13,755 కుటుంబాల వివరాలను ఆన్‌లైన్ నమోదు చేశామన్నారు.

విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు సర్పంచ్‌గా, ఎంపీటీసీగా సేవలందించి ప్రజాదరణ పొందిన సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నాయకుడు రాయల నాగేశ్వరరావు విగ్రహాన్ని ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పార్టీ గ్రామ కార్యదర్శి పులి గుజ్జు వెంకటస్వామి, ఆరెంపుల వెంకన్న, గోకినపల్లి సరోజన, సత్యం, గురవయ్య పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్, వైఎస్సార్ నగర్‌లో కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ శనివారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు కొత్తపల్లి పుష్ప, నాయకులు మహేష్, మైబు, నాగేశ్వరరావు, మొహిద్దీన్ పాల్గొన్నారు .

నేడు వ్యాసరచన పోటీలు

ఖమ్మం అర్బన్: ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల స్థాయిలో 'పునరుత్పాదక ఇంధన వనరులు' అనే అంశంపై వ్యాసరచన పోటీలను ఆదివారం నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ శైలజ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబర్చిన ఒక్కొక్క పాఠశాల నుంచి ఒకరు ఈ పోటీలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

నేడు 'భలే మంచిరోజు'

ఖమ్మంగాంధీచౌక్: దివంగత గాయకుడు ఘంటసాల వేంకటేశ్వరరావు జయంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో 'భలే మంచిరోజు' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సినీ సంగీత స్వర్ణయుగ మధుర గాన వాహిని ఆధ్వర్యాన ఈ కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ టి.వాసుదేవ్, శతగోపం సుదర్శన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దాశరథి కృష్ణమాచార్యులు, దాశరథి విజయలక్ష్మిపై చేసిన పరిశోధన వ్యాసగ్రంథాన్ని ఆవిష్కరిస్తారని వెల్లడించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	రోటీ కపడా రోమాన్స్
వినోద	భారతి రణగల్
సాయిరాం	మెకానిక్ రాకీ
ఆదిత్య	కంగువ
శ్రీనివాస	అమరన్
సినీ గెలాక్సీ	జీబ్రా

- ఖమ్మంగాంధీచౌక్

పారిశుద్ధ్యం మెరుగుపడేలా..

ప్రజాపాలన విజయోత్సవాల్లో ప్రత్యేక కార్యాచరణ

- తొమ్మిది రోజుల పాటు నగర పరిశుభ్రతకే ప్రాధాన్యం
- 3న 2కే రన్, కార్మికులకు కిట్లు పంపిణీ



పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు (ఫైల్)

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రతీ కార్యక్రమంలో నగర పరిశుభ్రతకే అధికారులు మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంలో నేటి (ఆదివారం) నుంచి ఈ నెల 9 వరకు ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఈ ఉత్సవాల్లో భాగంగా ఖమ్మంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. పారిశుద్ధ్యం పైనే ప్రత్యేక దృష్టి సారించి, ఈ తొమ్మిది రోజుల్లో చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలు చేశారు. 60 డివిజన్లలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులను చేయించనున్నారు. ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 3న ఖమ్మం నగరంలో కేఎంసీ ఆధ్వర్యంలో 2కే రన్‌ను నిర్వహించనున్నారు.

వ్యర్థాలు తొలగింపు..

తొమ్మిది రోజుల పాటు 60 డివిజన్‌లలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహించనున్నారు. రోజుకు 7 డివిజన్లలో ఈ డ్రైవ్ నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు చేశారు. డ్రెయినేజీల్లో సిల్ట్‌ను తొలగించడం, రోడ్ల వెంట వేసిన వ్యర్థాలను చెత్త సేకరణ వాహనాల్లోకి ఎత్తడం, ఖాళీ స్థలాల్లో, కూడళ్ల వద్ద పోసిన వ్యర్థాలను ఈ డ్రైవ్‌లో తొలగించనున్నారు. రోజువారీ పారిశుద్ధ్య పనులతో పాటు ప్రత్యేక డ్రైవ్‌ను కొనసాగించనున్నారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టే డివిజన్‌లలో పూర్తి స్థాయిలో డివిజన్ అంతటా శుభ్రం చేయించనున్నారు. రోడ్ల వెంట పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించనున్నారు.

కార్మికులకు హెల్త్ క్యాంపులు..

ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా డిసెంబర్ 3న అర్బన్ డేగా ప్రభుత్వం ప్రకటించడంతో ఆ రోజున కార్మికుల కోసం కేఎంసీ అధికారులు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నారు. 800 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఈ క్యాంపులో ఆరోగ్య పరీక్షలు చేయించనున్నారు. ఆ రోజు క్యాంపులో హాజరుకాని కార్మికులకు డివిజన్‌లలో హెల్త్ క్యాంపులు నిర్వహించేందుకు ఆలోచనలు చేస్తున్నారు. పారిశుద్ధ్య పనులు చేసే కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ క్యాంపుల్లో వివరించనున్నారు. ఇక అదే రోజు కార్మికులందరికి కేఎంసీ జాకెట్‌తో పాటు రెండు జతల గ్లౌజ్‌లు, బూట్లు అందించనున్నారు.

ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నాం..



ప్రజాపాలన విజయోత్సవాల్లో పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఈ ఉత్సవాల్లో ఖమ్మం నగరాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేలా సన్నాహాలు చేశాం. ప్రభుత్వ కార్యాలయాలకు, కూడళ్లల్లో ప్రజాపాలన విజయోత్సవాల లోగోలను ఏర్పాటు చేయడంతో పాటు, విద్యుత్‌దీపాలను అలంకరించనున్నాం.

– అభిషేక్ అగస్త్య, కమిషనర్, కేఎంసీ

కుల, మతాలకతీతంగా 'జనభోజనాలు'

ఖమ్మ మయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక సామాజిక సంఘాల భాగస్వామ్యంతో ఆదివారం జరిగే సకల జనుల భోజనాలకు కుల, మతాలకతీతంగా పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి ఆవుల అశోక్ కోరారు. శనివారం బల్లేపల్లిలోని మరీదు జగన్ తోటలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, విద్యావంతుల వేదిక నాయకులు నాగయ్య, గోకినపల్లి వెంకటేశ్వర్లు, స్వర్ణ భాస్కర్ , పుల్లయ్య, పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, నాగేశ్వరరావు, శ్రీనివాస్, మంగతాయి, రాకేష్, వెంకటేశ్వర్లు, భరత్, ధరణి, కృష్ణచైతన్య, వనిత, అనిత తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని బల్లెపల్లిలోని మలీదు జగన్ మామిడి తోటలో ఆదివారం తలపెట్టిన జన భోజనాలకు కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న కోరారు. అడ్డాలో ప్రచారం చేశారు. కిషన్ రావు, కోటయ్య, నారాయణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు .

'సీఎం కప్'ను విజయవంతం చేయండి



క్రీడా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నేలకొండపల్లి: సీఎంకప్ క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలంలోని కొత్తకొత్తూరు లో శనివారం పీఈటీ, పీడీలతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ స్థాయిలో ఈ నెల 7, 8 తేదీల్లో, 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో, 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం మండల స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చైర్మన్‌గా స్పెషల్ ఆఫీసర్, కన్వీనర్‌గా ఎంపీడీఓ, సభ్యులుగా తహసీల్దార్, ఎంఈఓ, గెజిటెడ్ హెచ్‌యంలు, ఎస్సై, పీఈటీ, సీనియర్ క్రీడాకారుడుతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంఈఓ బీ.చలపతిరావు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పీఈటీలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

బాలమల్లేష్ మృతిపై సంతాపం

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.బాలమల్లేష్ మృతిపై ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాగం హేమంతరావు సంతాపం ప్రకటించారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయన మృతి చెందడం బాధాకరమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఖమ్మంలో శుక్రవారం జరిగిన సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమయాత్రలోనూ బాలమల్లేష్ పాల్గొన్నారని హేమంతరావు గుర్తు చేసుకున్నారు.

గోశాలకు దాణా వితరణ



దాణాను వితరణ చేస్తున్న సభ్యులు

ఖమ్మంగాంధీచౌక్: కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా ఖమ్మం నగరంలోని గొల్లగూడెంలో ఉన్న శ్రీ కృష్ణ గోశాలకు శనివారం శ్రీ స్తంభాద్రి సేవా సమితి రూ.62 వేల విలువ చేసే దాణాను వితరణ చేసింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, లింగయ్య, సూరినేటి మల్లేశం, గజ్జి సూర్యనారాయణ, సంపత్‌కుమార్, సోమారపు సుధీర్, బజ్జూరి రమణా రెడ్డి, రమేష్, లక్ష్మీనారాయణ, భద్రయ్య, యల్లారావు పాల్గొన్నారు.

పొగతో తట్టుకోలేకపోతున్నాం...



ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

కామేపల్లి: కొమ్మినేపల్లి జీపీలోని డంపింగ్‌యార్డుకు తరలించిన చెత్తాచెదారానికి నిప్పు పెట్టడంతో సమీపంలోని కొత్త, ఎస్సీ కాలనీలోకి పొగ విపరీతంగా రావడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని, వెంటనే డంపింగ్ యార్డును వేరే చోటుకు తరలించాలని శనివారం కాలనీవాసులు ఆందోళన చేశారు. పొగ కారణంగా చిన్నారులు ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారిందని, తాము అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేకల లక్ష్మీనారాయణ, పిట్టల ఉపేందర్, గంట శ్రీనివాస్, గొడుగు రమేష్, సుశీల, చంద్రకళ, కవలమ్మ, తురక సతీష్, యంద్ర నీలమ్మ, పందుల నాగమణి, అలింబి, నరసమ్మ, ఉపేంద్ర పాల్గొన్నారు.

గుంటు మల్లన్న గ్రామోత్సవం

ఖమ్మంగాంధీచౌక్: కార్తీకమాస మహోత్సవాల్లో భాభాగంగా నగరంలోని ట్రంక్ రోడ్‌లో ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి వారి గ్రామోత్సవం శనివారం రాత్రి వైభవంగా జరిగింది. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భక్తుల కోలాహలం నడుమ నగర పుర వీధుల్లో ఊరేగింపు సాగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి చండూరు రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన గ్రామోత్సవంలో ఆలయ అర్చకులు దాములూరి వీరభద్రరావు, దాములూరి కృష్ణశర్మ పాల్గొన్నారు.

టాలెంట్‌టెస్ట్‌లో ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న హెచ్ఎం

ఖమ్మంఅర్బన్: జిల్లా గణిత ఫోరం ఆధ్వర్యంలో మండలస్థాయిలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్ పోటీల్లో నగరంలోని కైకొండాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.భార్గవి ప్రథమ బహుమతి సాధించినట్టు హెచ్ఎం డి.శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు ప్రసంశాపత్రం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు డి. శ్రీదేవి , ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

వనసమారాధన

నేలకొండపల్లి: భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం వనసమారాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పొన్నగాని శ్రీనివాస్, తెల్లగొర్ల లింగస్వామి, మచ్చా రఘుపతిరావు, గంజికుంట్ల వెంకన్న, పాలడుగు పూర్ణచందర్‌ప్రసాద్, నెల్లూరి వీరబాబు, చారీ, యలమద్ది లెనిన్, భాస్కర్‌రావు, యం.రేణుక తదితరులు పాల్గొన్నారు.

నేడు విశ్వబ్రాహ్మణ వనసమారాధన

ఖమ్మంఅర్బన్: నగరంలోని గొల్లగూడెం రోడ్డులోని పాదిలి వెంకటేశ్వర్లు మామిడితోటలో ఆదివారం నగర విశ్వబ్రాహ్మణ వనసమారాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నగర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ వనసమారాధన కమిటీ సభ్యులు ఒక శనివారం ప్రకటనలో తెలిపారు. కుటుంబసభ్యులు ఈ కార్యాక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జీవన భృతి ఇవ్వాలి

నేలకొండపల్లి: వ్యవసాయ కార్మికుల కు రూ.12 వేల జీవన భృతిని వెంటనే ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రంను స్థానిక తహసీల్దార్‌కు శనివారం అందించారు. సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే ప్రదర్శన, ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు బందెల వెంకయ్య, పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, షకీలా, గూడెల్లి పెద్ద వెంకన్న, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియదర్శినిలో గ్లోబల్ లీడర్‌మీట్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నెక్ట్స్‌స్టెప్ ఆధ్వర్యంలో గ్లోబల్ లీడర్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె.నవీన్‌బాబు మాట్లాడుతూ... విదేశాల్లో చదువుకోవడం అనేది జీవితాన్ని మార్చే అనుభవమని, ఇది విద్యార్థుల కెరీర్‌ను ముందుకు తీసుకెళితే అనేక ప్రయోజనాలు అందుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ సిహెచ్. రిషితరావు, ప్రిన్సిపాల్ బి.గోపాల్, డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, అధ్యాపకులు, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

సింహగర్జనను జయప్రదం చేయండి

ఖమ్మం మయూరిసెంటర్ (ఖమ్మం మామిళ్ల గూడెం) : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించే మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర కో చైర్మన్ పల్లా రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో తిరిగి ప్రచారం చేస్తూ వాహనాల ఏర్పాటుకు సహకరించాలన్నారు. మాల మహానాడు జిల్లా గౌరవ అధ్యక్షుడు లింగాల రవికుమార్, దామల్ల సత్యనారాయణ, కొరివి దయానంద్, ముదుసు జాకబ్ ప్రతాప్, బాబురావు, సుధాకర్, గుమ్మడి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మి దశాబ్ది ఉత్సవాలు



పూజలు చేస్తున్న భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గాంధీచౌక్‌లో ఉన్న శ్రీ వినాయక ఆలయ మండపంలో శనివారం అష్టలక్ష్మి వైభవ దీపిక దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. లోక కల్యాణార్థం విశ్వరూప దర్శన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్ర నామం, వెంకటేశ్వర గానగాత్రం, సౌందర్యలహరి వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను వేదపండితులు రఘునాథాచార్యులు, భరద్వాజాలు నిర్వహించగా, నగరానికి చెందిన యర్రం బాలగంగాధర్ తిలక్, దుర్గ, కృష్ణవేణి, రాజేశ్వరి, పెనుగొండ జయ, మేళ్లచెరువు శ్రావణి, పైడిమర్రి దేవసేన, లలిత, శిశికళ తదితరులు పాల్గొన్నారు.

చర్చి ప్రారంభం

కూసుమంచి: మండలంలోని జుజుల్‌రావుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చిను ఖమ్మం మేత్రాసనం ఆర్సీఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఫ్యారిస్ చర్చి ఫాదర్ కొమ్ము ఆంటోని, ఆలయ స్పాన్సర్లు థామస్, డాక్టర్ గీత, మాజీ సర్పంచ్ మందడి పద్మా, మత గురువులు తప్పేట శౌరీ, ఐజాక్, జయరాజ్, ఏసురత్నం, థామస్ జోసెఫ్, చార్లెస్, సుధాకర్, నవీన్, సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

రఘునాథపాలెం: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి బానిసలు కావద్దని రఘునాథపాలెం సీఐ ఉస్మాన్‌షరీఫ్ సూచించారు. మండల కేంద్రంలోని స్కూల్ ఆఫ్ ఎక్సలెంట్ గురుకుల పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం సీఐ, టీఎస్ నాబ్ సీఐ బి.రాములు మాట్లాడుతూ... డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం కృషి చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని బురహాన్‌పురం సబ్‌స్టేషన్ 11 కేవీ రామాలయం ఫీడర్ రవీంద్రనాథ్ ఠాగూర్ రోడ్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏడీఈ నాగార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్-5 పరిధిలోని 11 కేవీ రిక్కాబజార్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు చెరువు బజార్, తుమ్మలగడ్డ, మోమినాన్ ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతుసభకు తరలిన అన్నదాతలు

రఘునాథపాలెం: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో శనివారం జరిగిన రైతుపండగ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి రైతులు ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వివిధ రకాలైనటువంటి స్టాళ్లను రైతులందరూ సందర్శించి నూతన సాగు విధానాలు తెలుసుకున్నట్లు ఏఓ ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. రఘునాథపాలెం సహకార సొసైటీ అధ్యక్షుడు తాతా రఘురాం, ఏఈఓ శివ కృష్ణ, గుత్తా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



రఘునాథపాలెం: సభ వద్ద రైతులు

వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, నాయకులు బెల్లం శ్రీనివాస్, రామసహాయం అరవిందరెడ్డి, ఉన్నం రాజశేఖర్, ఏఈఓలు బాలకష్ణ, ప్రదీప్, సంతోష్, మౌనిక, కరిష్మా, నవనీత, సౌమ్య ఉన్నారు.

కూసుమంచి: రైతుసభకు మండలం నుండి రైతులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఏఓ వాణి ఆధ్వర్యాన వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో అమిస్తాపూర్‌కు బయలుదేరారు.

సుబ్లేడులో సంబురాలు...

రైతుపండుగ నిర్వహిస్తున్న సందర్భంగా సుబ్లేడు ఐకేపీ ధాన్యం నుగోలు కేంద్రంలో సంబురాలు చేశారు. బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, సొసైటీ సీఈఓ సత్యనారాయణ, సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీవీలో వీక్షణ..

తిరుమలాయపాలెం: రైతుపండుగ సభను మండలంలోని దమ్మాయిగూడెం రైతు వేదికలోని టీవీలో రైతులు వీక్షించారు. మద్దులపల్లి మార్కెట్ కమిటీ



కూసుమంచి: బస్సు వద్ద రైతులు..



తిరుమలాయపాలెం: టీవీలో వీక్షిస్తున్న రైతులు

ప్రభుత్వమే బాధ్యత వహించాలి..

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్రంలోని పలు గురుకులాల్లో, పాఠశాలల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వామపక్ష విదార్థి సంఘాల నేతలు అన్నారు. శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్‌లో భాగంగా నగరంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శులు తుడుం ప్రవీణ్, వంగూరి వెంకటేష్, గోకినేపల్లి మస్తాన్ మాట్లాడుతూ... పాలకులు ప్రభుత్వ విద్య రంగాన్ని విస్మరిస్తే సహించేది లేదన్నారు. వరుస ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు ప్రసాద్, నాగరాజు, బాలాజీ, గోపి, లక్ష్మణ్, యశ్వంత్, సాదిక్, సందీప్, వెంకటేష్, రాజు, మనోజ్, త్రినాథ్, భాను కిరణ్ ఉన్నారు.

- కామేపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యాన చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఊట్కూర్, కామేపల్లి పాఠశాలల ఎదుట విద్యార్థులతో కలిసి ఆందోళన చేశారు. పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వి రాకేష్, పీడీఎస్‌యూ అజ్మీరా అఖిల్, సంతోష్, గణేష్, అఖిల్, శరత్ పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

- ఖమ్మంరూరల్: గురుకులాల్లో చోటు చేసుకుంటున్న ఫుడ్‌పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్, దుర్గాప్రసాద్, మల్లేష్, సాయి, నరేష్ ఉన్నారు.
- కూసుమంచి: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ మండలంలో విజయవంతం అయింది. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు శీలం ఉమేష్ నాయకులు సునీల్, జగదీష్, అభి పాల్గొన్నారు.



కామేపల్లిలో..

నేలకొండపల్లి: మండలంలో విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్, రాజు,శ్రీను, నాగరాజు, వెంకన్న, హరీష్, అరవింద్, ఉమేష్, నాగేంద్రబాబు, మహేందర్, రంజిత్‌కుమార్, నవీన్ పాల్గొన్నారు.



కూసుమంచిలో..



ఖమ్మంరూరల్: జలగంనగర్ పాఠశాలలో..